యాదవ సంఘం అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న మాజీ మంత్రి

హన్వాడ, ఫిబ్రవరి 16 : హన్వాడ మండల యాదవ సంఘం మండల కమిటీని ఆ సంఘ నాయకులు అదివారం ఎన్నుకొన్నారు. యాదవ సంఘం మండల అధ్య క్షు�లుగా బాల్‌చిన్నయ్య, కార్యదర్శి ఆంజనేయులు ఎన్నుకోగా వారిని మాజీ మంత్రి శ్రీనివా స్‌గౌడ్ శాలువాలతో సన్మానిం చారు. అలాగే ఇబ్రహీం బాబ్ బీఆర్ఎస్ నాయకుడు యాదయ్య అనారోగ్యతో చికిత్స పొందుతుండగా వారిని పరామర్శిం చారు. ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అలాగే నాయినోనిపల్లిలో ఇటీవల బీఆర్ఎస్ కార్యకర్త చని పోవడంతో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి పరామర్శిం చారు. ఆయన వెంట రైతుబంధు సమితి మాజీ మండలా ధ్యక్షుడు రాజుయాదవ్, నాయకులు శ్రీనివాసులు, చెన్నయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఐదో రోజుకు చేరిన నిరాహార దీక్ష

దీక్షలో మాట్లాడుతున్న ఎంపీ అరుణ

జడ్చర్ల టౌన్, ఫిబ్రవరి 16 : జడ్చర్ల మండలం ఉదం డాపూర్ ప్రాజెక్టు నిర్వాసితుల నిరాహారదీక్ష ఆదివారంతో ఐదో రోజుకు చేరింది. దీక్షలో భాగంగా అక్కడే వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. వన్‌టైం కింద పునరావాస ప్యాకేజీ ఇచ్చి న్యాయం చేయాలని నిర్వాసితులు నినాదాలు చేశారు. ప్రాజెక్టుకు వ్యతి రేకం కాదు.. మాకు ఇచ్చే పరి హారం కోసమే మా పోరాటం అంటూ నిర్వాసితులు దీక్ష చేపట్టారు. సీఎం రేవం త్‌రెడ్డికి పాలమూరు బిడ్డల కష్టాలు కనిపించడంలేదా.. సొంత జిల్లా రైతులను పట్టించుకో నోడూ.. రాష్ట్రానికి ఏం పట్టించుకుం టాడు అని మహబూ బ్‌నగర్ ఎంపీ అరుణ అన్నారు. జడ్చర్ల మండలం ఉదండాపూర్‌లో కొనసాగుతున్న నిర్వాసితుల రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆదివారం ఆమె సందర్శించి నిర్వాసితులకు పోరాటానికి సంపూర్ణ మద్దతు పలికారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే ఉదండాపూర్ నిర్వాసితులను సీఎం క్యాంప్ కార్యాలయానికి పిలి పిం చుకొని చర్చించాలని సూచించారు. నియో జకవర్గ రైతులపై చిత్త శుద్ధి ఉంటే ఉదండ పూల్ నిర్వా సితులకు రూ.25లక్షలు ప్యాకేజీని ఇప్పించి ఇచ్చిన హామీని నిలబెట్టు కోవాలని ఎమ్మెల్యే అనిరు ధ్‌రెడ్డికి సూచిం చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీనివా స్‌రెడ్డి, పద్మజారెడ్డి, కృష్ణయ్య, రమేశ్‌జీ, బాలవర్ధన్ గౌడ్, నర్సిం హులు, అమర్‌నా థ్ గౌడ్, నవీన్, గౌరి శంకర్ పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపరాదు

నారాయణపేట, ఫిబ్రవరి 16 : మద్యం తాగి వాహనాలు నడపరాదని ఏఎస్సై అంజిలయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని పలు చోట్ల పోలీసులు వాహనా ల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బ్రీత్ అనలైజర్‌తో మద్యం తాగి వాహనాలు నడిపే వారిని తనిఖీ చేసి ఆరు కేసులు నమోదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని పేర్కొన్నా రు. మద్యం తాగి వాహనాలు న డిపితే జరిమానా తోపాటు జైలు శిక్ష విదిస్తామని హెచ్చారించారు. కేసులు పునారావృతం అయితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరు గతుందన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

మిడ్జిల్, ఫిబ్రవరి 16 : గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మిడ్జిల్ మండల కేంద్రంలోని చోటుచేసుకున్నది. ఎస్సై శివ నాగేశ్వరరావు కథనం మేరకు రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామానికి రాఘవేందర్(25) మిడ్జిల్‌లో పనులు ముగిం చుకొని బైకుపై వెంక టాపుల్ వెళ్తుండగా వెల్జల్ రోడ్డు, వెంకోబా చికెన్ కంపెనీ సమీపంలో వెనక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనపై కేసునమోదు చేసు కొని దర్యాప్తు చేస్తామని ఎస్సై తెలిపారు.

రైలు కిందపడి గుర్తు తెలియని మహిళ మృతి

బాలానగర్ (రాజా పూల్), ఫిబ్రవరి 16 : రాజా పూల్ మండలం ముది జ్జెపల్లి శివారులో ఆదివారం రైలు కిందపడి గుర్తు తెలియని ఓ మహిళ మృతి చెందినట్లు రైల్వే ఎస్సై సయ్యద్ అక్బర్ తెలిపారు. సుమారు 35 సంవత్సరాల గుర్తు తెలియని మహిళ తెల్లవారుజామున రైలు కిందపడి మృతి చెందినట్లు పేర్కొన్నారు. ప్రాథమిక విచారణ అనంతరం మృత దేహాన్ని జడ్చర్ల మార్చురీకి తరలించినట్లు చెప్పారు.

అనుమానాస్పదస్థితిలో యువకుడి మృతి

మూసాపేట, ఫిబ్రవరి 16 : అడ్డాకుల మండలం సుంకర రామయ్యపల్లిలో అనుమానస్పదంగా ఓ యువకుడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని మృతి చెందిన ఘటన చోటు చేసుకున్నది. ఆదివారం ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఈవిధంగా ఉన్నాయి. మృతుడు మల్లే శ్(21)తల్లిదండ్రులు అలి మేలు-కొండన్న శ్రీశైలం వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో మల్లేశ్ ఉరేసు కొని మృతి చెందాడు. ఇందుకు సంబం ధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మహిళ , బాలుడు అదృశ్యం

నవా బేట, ఫిబ్రవరి 16 : నవా బేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని యన్మంగండ్ల గ్రామానికి చెందిన ఓ మహిళ, నాలుగేళ్ల బాలుడు అదృశ్యమైన ఘటనపై కేసు న మోదు చేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం యన్మన్‌గండ్లకు చెందిన బైండ్ల కిష్టయ్య భార్య సంపూర్ణతో కలిసి బతుకు డెవు కోసం శంషాబాద్‌లో ఉంటున్నారు. ఇటీవల సంక్రాంతి పండుగ సమయంలో సంపూర్ణ తల్లి బైండ్ల సత్యమ్మ ఆమె మనవడు ఆదిత్యను తీసు కొని యన్మన్‌గండ్లకు వెళ్లింది. ఈనెల 14న ఆదిత్యను తీసుకుని శంషా బాద్ వస్తున్నానని సత్యమ్మ ఫోన్‌చేసి చెప్పింది. కానీ రెండు రోజులు గడచినా సత్యమ్మ, ఆదిత్య ఇంటికి రాలేదు. బంధువుల ఇండ్లలో వెతి కినా వారి జాడలేదు. దీంతో ఆదివారం సంపూర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

PUBLIC NOTICE

Date 15-02-2025

It is hereby noticed to the general public that G. Maheshwar Goud S/o G.Krishnaiah Goud, resident of H.No. 14-8-92/1, Marlu, Mahabubnagar Town & District has lost his **original registered document no.4869/2006 (link document)** of his property i.e., plot no.29, in sy.no. 102/6/A, extent 200.00sq.yards, bounded as **East:** plot no.36, **West:** 20 feet road, **North:** Plot no.30, **South:** Plot no.28, situated at ward no.14, block no.11, Christianpally, Mahabubnagar Municipality, which he purchased through registered sale deed no.10433/2024 from its previous owner, while he was traveling from Christianpally to Marlu on 11-02-2025 by auto on the way in the limits of Christianpally, he found missing his original registered link document. If the above said document is found in the possession of anybody or got any objections, rights or claims, they shall approach the undersigned within (7) days. If no such claims are received, deeming that there are no objections, rights or claims over the said property and the said deed is really lost and that any further subsequent claims / rights will not be entertained.

T. CHANDRA SHEKAR ADVOCATE
H.No.4-11-25, Ramnagar, I-TownPolice Station, Mahabubnagar. Cell No. 9396321776

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Janampet Village కి చెందిన Kurva Srisailam S/o Ramulu, aged 28 years, Occ: Agriculture, R/o H.No.1-70, Kurvageri, Janampet (V), Musapet Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్థిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్థిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్థిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్థి వివరాలు: All that the part & parcel of residential house plot an extent of 240 Sq.Yards, in Sy.No.248/1/AA, 248/2, situated within the limits of Janampet Village, Musapet Mandal, Mahabubnagar Dist. **హద్దులు: East :** Sy.No.248/1/AA, 248/2, **West:** 20ft Road, **North:** Sy.No.248/1/AA, 248/2, **South:** Sy.No.248/1/AA & 248/2.

K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

దర్జాగా దారేశారు..!

- ఆధారాలు లేకుండానే వాగులోకి మట్టి రోడ్డు
- అక్రమ రవాణాకు తెరలేపిన ఇసుక మాఫియా

పొన్నకల్ వాగులోకి వేసిన దారులు

మూసాపేట, ఫిబ్రవరి 16 : ఒక వైపు జిల్లా అధికార యంత్రాంగం అక్రమ ఇసుకను అరికట్టాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు.. మరోవైపు ఇసుక అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు. అడ్డాకుల, మూసాపేట మండల్లాలో మాత్రం ఇసుక అక్రమ రవాణాకు కొనసాగుతూనే ఉన్నది. ఒకవైపు అధికారులు ఇసుక డంపులు, ఇసుక తరలిస్తున్న వాహనాలను సీజ్ చేస్తున్నా.. మరోవైపు వాగులోకి ఇసుక మాఫీయా దర్జాగా దారులు వేస్తున్నారు. అడ్డాకుల మండలంలోని పొన్నకల్ శివారులో పెద్దవాగు నుంచి ఇసుక తరలించేందుకు తమకు అనుమతులు వచ్చాయని ఏకంగా వాగులోకే దారులు వేశారు. గ్రామానికి వేసినట్లు భారీగా మట్టి రోడ్డును వేశారు. ఈ విషయంపై దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ గ్రామ పర్యటనకు వెళ్లినప్పుడు గ్రామ రైతులు ఇసుక తరలిస్తే భూగర్భజలాలు తగ్గిపోయి పంటలు ఎండిపో తాయని, ఇసుక తరలింపు నిలుపుదల చేయాలని వినతిపత్రం అందజేశారు. అందుకు ఎమ్మెల్యే కూడా సానుకూలంగా స్పందించి వెంటనే ఇసుక తరలింపు నిలి పివేస్తామని చెప్పారు. కానీ ఇసుక మాఫీయా మాత్రం ఎలాంటి ఆధారాలు లేకుండా వాగులోకి దారులు వేస్తూ భారీ వాహనాలను వాగులోనే ఉంచుతున్నారు. దీంతో రైతుల్లో ఆందో ళన పెరు గతున్నది. వాహనాలు అక్కడి నుంచి తరలిం చాలని కోరు తున్నారు.

జోరుగా ఇసుక అక్రమ రవాణా

మాగ నూరు, ఫిబ్రవరి 16 : మండల కేంద్రంలోని పెద్దవాగు నుంచి మండలంలోని కొత్తపల్లి, గురువురావు లింగంపల్లి, తాలంకరి, కృష్ణా మండలం ఆలంపల్లి గ్రామాలకు రాత్రి సమయంలో కొందరు వ్యక్తులు ట్రాక్టర్ల ద్వారా నిత్యం ఇసుక అక్రమ రవాణాను జోరుగా కొనసా గిస్తున్నారు. పలుమార్లు గ్రామస్తులు, పోలీసుల దృష్టికి తీసు కవెళ్లినా ఇ సుక అక్రమ రవాణా నిత్యం కొనసా గతున్నది. శనివారం రాత్రి మండల కేంద్రానికి చెందిన కొందరు వ్యక్తులు మూడు ట్రాక్టర్ల ద్వారా ఇసుక అక్రమ రవాణా చేస్తుంటే డయల్ 100 సిబ్బంది పట్టు కొనివదినట్లు గ్రామస్తులు చర్చించుకుం టున్నారు. ప్రభుత్వం అక్రమ ఇసుక రవా ణను అరిక ట్టాలని ఇప్పటికే అధికారులు ఆదేశించిన మాగనూరు పోలీసు అధికారులు దానికి విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణాకు సహకరిస్తున్నట్లు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఉన్న తాధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఇసుక రవాణాను అడ్డుకట్ట వేయాలని ప్రజల కోరుతున్నారు.

బీఆర్ఎస్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 16 : భారత రాష్ట్ర సమితి నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. జడ్చర్లలోని మాజీ ఎమ్మెల్యే స్వగృహంలో ఆదివారం మాజీ మంత్రి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా బీఆర్ఎస్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యాదయ్య, నాయకులు మురళి, రఘుపతి రెడ్డి శంకర్‌నాయక్, శ్రీకాంత్, ఇంతియాజ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి బడ్జెట్‌తేని ఎంపీలు రాజీనామా చేయాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

సమావేశంలో మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

మహబూ బ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 16 : రాష్ట్రానికి బడ్జెట్ తీసుకరాని ఎంపీలు, కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వె స్లీ డిమాండ్ చేశారు. ఆ ది వారం జిల్లా కేంద్రంలోని అరుంధతి భవనంలో నిర్వ హించిన స మావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2025-26 ఏడాదికి అతి తక్కువగా రూ.50.65కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టి పేద, మధ్య తరగతి కుటుంబాలు, శ్రామిక వర్గాలు, రైతు, వ్యవసాయ కూలీలకు శఠగోపంపెట్టి దళిత, గిరి జ, మైనా ర్టీలకు మొండి చేయి చూపించిందని మండిపడ్డారు. ఈ బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఈనెల 18, 19వ తేదీల్లో దేశవ్యాప్తంగా నిరసనలతో ఆందోళనలు చేపడతామని హెచ్చరిం చారు. పాల ముల్ - రంగా రెడ్డిప్రాజెక్టుకు జాతీయ హోదా, రైల్వేలైన్ కొత్త ప్రాజెక్టుల ప్రకటనపై ఊసేలేదన్నారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వే షన్లు అమలు చేసి, బీసీ జనాభా తగ్గింపుపై స్పష్ట మైన హామీ ఇవ్వాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కురుమూర్తి, సాగర్, భూపాల్, వెంక టేశాములు, కొత్వాల్, జనార్దన్, గోపాల్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులకు భయపడం

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

విలేకరులతో మాట్లాడుతున్న బస్వరాజ్‌గౌడ్

భూత్పూర్, ఫిబ్రవరి 16 : బీఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం అక్రమ కేసులకు భయపడేది లేదని బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన ఇంట్లో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ముసు గులో దగా కోరు పాలనను కొనసా గిస్తుందని ఆయన తీవ్రంగా దుయ్యబ ట్టారు. ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసే విధంగా పాలనను చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఏనాడు ప్రతిపక్షాలపై అక్రమ కేసులను నమోదు చేయలేదని, పోలీసుల పహారాలో పాలనను చేస్తున్నట్లు ఉందని ఆయన దుయ్యబ ట్టారు. అనంతరం సింగిల్‌విండో చైర్మన్ అశో క్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ఎమ్మెల్యే స్థాయి నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతిప క్షాల గొంతు నొక్కే ప్రయత్నమే చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వానికి ఎప్పటికీ మంచి పద్ధతి కాదన్నారు. అనంతరం మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడి యాలో వచ్చిన పోస్ట్‌ను పెడితే కేసులు పెట్టడం ఎంతవరకు సమం జుమన్నారు. కాంగ్రెస్ నాయకులు చేస్తున్న తప్పులను పింక్ బుక్‌లో నమోదు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మీజా ఎంపీపీ చంద్ర మౌళి మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, నర్సింహాగౌడ్, సత్యనారాయణ, శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు మురళీధర్‌గౌడ్, అశో క్‌గౌడ్, గోప్లా పుల్ సత్యనారాయణ, నరేశ్‌గౌడ్, సురేశ్‌గౌడ్, సాధిక్, తిరుపతయ్య గౌడ్ బ్రహ్మయ్య పాల్గొన్నారు.

హక్కుల కోసం సంఘటితం కావాలి

సమావేశంలో మాట్లాడుతున్న కిరణ్

ఊట్కూర్, ఫిబ్రవరి 16 : రాజ్యాంగబద్ధంగా హక్కులను సాధించుకునేందుకు బావర్చీలు సంఘటితం కావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కిరణ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో బావర్చి అసోసియేషన్ సమావేశం నిర్వ హించి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అధ్యక్షుడిగా మునీర్, ఉపా ధ్య క్షుడిగా సుభాన్, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో దాదాపు 500 మంది నిరుపేదలు శుభకార్యాలల్లో వంటలు వండుతూ స్వయం ఉపాధి పొందుతున్నారని అసంఘటితంగ చట్టాలు కూడా వీరికి వర్తించడం లేదని పేర్కొన్నారు.

వంట వండే వాళ్లను ప్రభుత్వం వెంటనే గుర్తించి తగిన చట్టాలను రూపొందిం చాలని డిమాండ్ చేశారు.

జేఈఈ మెయిన్స్ విద్యార్థికి ఘన సన్మానం

విద్యార్థినిని సన్మానిస్తున్న మైనార్టీ నాయకులు

దేవరకద్ర, ఫిబ్రవరి 16 : దేవరకద్ర మైనార్టీ రెసిడెన్సియల్ కాలేజీలో చదువుతున్న విద్యార్థి మహ్మద్ సల్మాన్ జేఈఈ మెయిన్స్ పరీక్షలో రాష్ట్ర రెండో ర్యాంకు, జిల్లా మొదటి ర్యాంకు సాధిం చడంతో ఆదివారం మైనార్టీ మండల నాయకులు విద్యార్థిని ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా విద్యార్థి మహ్మద్‌స ల్మాన్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించి అనంతరం మైనార్టీ రెసిడెన్సియల్ జూనియర్ కాలేజీలో చదివి జేఈఈ మెయిన్స్ పరీక్షలో 97.25 శాతం మార్కులు సాధించడంతో రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు, జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సయ్యద్ ఫారుఖ్, ఎండీ జమిల్, సయ్యద్‌గౌస్, ఖలీద్, అంజాద్ అలీ, జహేద్, వాహిద్ అల, సైప్, లియఖత్ అలీ, మాజిద్, అబుబకర్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలి

జాతీయ స్థాయి పోటీలకు బయలుదేరిన లింగప్ప

నారాయ ణపేట టౌన్, ఫిబ్రవరి 16 : క్రీడాకారులు నేషనల్ ప్యారా అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చాటి పతకాలు సాధిం చాలని అథ్లె టిక్స్ అసో సియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ సూచిం చారు. ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో 23వ నేషనల్ ప్యారా అథ్లెటిక్స్ పోటీలు జరుగనున్నాయని పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేం దుకు జిల్లా నుంచి లింగప్ప, కనకప్పలు బయలుదేరి వెళ్లారు. మక్తల్ పట్టణానికి చెందిన బాలకృష్ణారెడ్డి క్రీడాకారుడు లింగప్పకు రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశాడు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నవా బేట, ఫిబ్రవరి 16 : నవా బేట మండలంలోని కారుకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వ హిం చుకున్నారు. 1996-97 సంవత్సరం బ్యాచ్ కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. తమ పూర్వ పరి చయాన్ని గుర్తుచేసే సంగ తులను ఒకరి కొకరు చెప్పుకుంటూ నాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. కార్యక్రమంలో గురువులు కృష్ణయ్య, రాంరెడ్డి, సుమతి, దశర థ్‌నాయక్, పూర్వ విద్యార్థులు స్వప్న, రజిత, అరుణ, బుచ్చయ్య, నరేందర్, వెంకటేశ్ గౌడ్, సత్త య్య, జనార్దన్, గోవర్ధన్ పాల్గొన్నారు.

అధిక రుసుము వసూలు చేస్తే చర్యలు

కృష్ణ, ఫిబ్రవరి 16 : మీ సేవా కేంద్రాల్లో వివిధ సేవల నిమిత్తం ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుం టామని కృష్ణ మండల తాసీల్దార్ వెంకటేశ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేప ట్టిన కార్య క్రమాల్లో భాగంగా నూతన రేషన్ కార్డుల ప్రక్రియ ఆన్‌లైన్‌లో కరెక్షన్, కొత్త దరఖాస్తులు, స్లాట్‌బుకింగ్ కోసం ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారమే రుసుము తీసుకోవాలని, అధికంగా వసూలు చేస్తే మీ సేవా కేంద్రాల నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామన్నారు.

అట్టహాసంగా ముగిసి మహా నగరోత్సవం..

స్టాల్స్ వద్ద అధికారులతో కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 16 : జిల్లా కేంద్రంలోని శిల్పరామంలో మూడు రోజులుగా కొనసాగిన మహా నగరోత్సవం ఆదివారం అట్ట హాసంగా ముగిసింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు భారీగా తరలివచ్చిన ప్రజలు స్టాల్స్ వద్ద షాపింగ్ చేస్తూ సందడిగా కనిపించారు. ఓపెన్ ఆడిటోరియంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, సినిమాలు ప్రజలను అక ట్టుకున్నాయి. చిన్నారుల సంప్రదాయ నృత్యాలు, మిమిక్రీ, జానపద నృత్యాలు అలరించాయి. స్టాళ్లలో ఏర్పాటు చేసిన వివిధ వస్త్ర దుకాణాలు, మోటర్ వేకిల్స్, తిను బండరాలను కలెక్టర్ విజయేందిర బోయి, అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ డ్డి తిలకిం చారు. ఓపెన్ ఆడిటోరియం వద్ద కలెక్టర్‌తో ప్రజలు కుటుంబ సభ్యులు సేల్ఫీ తీసుకున్నారు.

కరాటే పోటీల్లో జిల్లాకు పతకాలు

చాంపియన్‌షిప్ అందుకుంటున్న విద్యార్థులు

మహబూ బ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 16 : నారాయణపేట్‌లోని ఎస్ఆర్ ఫంక్షన్‌హా ల్లో ఆదివారం ముగిసిన 24వ జాతీయస్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీలో జిల్లాకు చెందిన కింగ్ షాటో ఖాన్ కరాటే డూ ఇండియా బాల, బాలికలు ఉత్తమ ప్రతిభ కనబరిచి చాంపియన్‌షిప్‌తోపాటు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా బాలుర, బాలికల విభాగంలో చాంపియన్ షిప్‌ను కైవసం చేసిన మొహమ్మద్ హుజైఫాషరీఫ్, హాప్సబేగం, బంగారు పతకాలు సాధించిన ఆయేషా బేగం, ఉమ్మేఖిజ్రా బోన్ని మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి, బీకేఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి అభినందించి చాంపియన్‌షిప్ అందజేశారు.